# ఏ పార్టీకైనా కార్యకర్తలే పునాది



ఎఐసిసి అబ్జర్వర్

వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 13 అక్టోబరు, 2025 | పేజీలు :06


## గీత కార్మికుల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ వినతి పత్రం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కృష్ణ కాలనీ గౌడ కులస్తుల కమ్యూనిటీ హాలు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి నిర్మాణ పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ స్థలాలను నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇచ్చినారని అందులో భాగంగా గౌడ కులస్తులకు 1 ఎకరం భూమిని, భవన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేశారని, గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం వెంటనే గౌడ కుల కమ్యూనిటీ హాలును పనులు ప్రారంభించాలని ప్రస్తుత కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు.

## లక్ష్యానికి అనుగుణంగా శ్రమిస్తే సాధ్యం కానిదేదీ లేదు



డిప్యూటీ కలెక్టర్ మహ్మద్ అహ్మద్

**ప్రజాపక్షం/దామెర:** ఒక లక్ష్యానికి అనుగుణంగా శ్రమిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని డిప్యూటీ కలెక్టర్ మహ్మద్ అహ్మద్ అన్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్. 1 ఫలితాల్లో ప్రతిభ చూపి డిప్యూటీ కలెక్టర్‌గా మెదక్ జిల్లాలో శిక్షణ పొందుతున్న మహ్మద్ అహ్మద్‌ను దామెర మండలంలోని ఊరుగొండలోని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ.. తాను ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివి గ్రూప్. 1 సాధించానన్నారు. యువత పెడదారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలోని యువకులు ఉద్యోగాలకు సన్నద్ధమైతే తాను వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, అధ్యక్షుడు తాజుద్దీన్, సాబీర్ అలీ, ఆజాం ఖాన్, రషీద్, ఖైరత్, జహీర్, ముజీబ్, మాలిక్, మదార్, గండు సుదర్శన్, సునీల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, భూపతి రమేశ్, జన్ను సాంబయ్య, ఆరోగ్యం, బండి సతీష్ ముదిరాజ్, జన్ను సాగర్, మధూకర్, జన్ను రమేశ్, విజయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి పదవికి దరఖాస్తు సమర్పించిన టిపిసిసి ఒబిసి కోఆర్డినేటర్



**ప్రజాపక్షం/ కమలాపూర్;**హన్మకొండ డిసిసి భవన్‌లో ఆదివారం జిల్లా కాంగ్రేస్ కమిటి అధ్యక్ష స్థానానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఎఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ (ఒడిస్సా) రావడంతో టిపిసిసి ఒబిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్ దరఖాస్తు సమర్పించారు. రవీందర్ 1988 సంవత్సరంలో మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా కాంగ్రేస్ పార్టీలో ప్రస్థానం మొదలుపెట్టి మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులుగా, జిల్లా యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులుగా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా, డిసిసి ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్‌గా నేటి వరకు పార్టీలో పనిచేస్తున్నా నేను కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ని అవంతరాలు ఇంబ్బందులు ఎదురైనా 37 సంవత్సారాలుగా పార్టీని విడవకుండా కన్న తల్లిలాంటి కాంగ్రేస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రేస్ పార్టీని ఊపిరాగా జీవిస్తూనాన్నని అనునిత్యం కాంగ్రేస్ కార్యక్రమాలలో భాగస్వామిగా పాలుపంచుకుంటు కాంగ్రేస్ పార్టీపై విశ్వాసంతో నమ్మకంతో అంకితభావంతో పనిచేస్తున్న తమలాంటి వారికి గుర్తించి ఆదరించాలని ఏఐసిసిఅబ్జర్వర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝూన్సీ ఉన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** సబ్ నేషనల్ పల్స్ పోలియో కార్యక్రమం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 19 బూతుల్లో ఆదివారం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా స్టేట్ అబ్జర్వర్ శ్రీనివాస్ అకస్మాత్తుగా పోలియో కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలకు టీకాలు వేశారో లేదో తనిఖీ చేసి ఏఎన్ఎంలు, ఆశాల పనితీరును పరిశీలించారు. పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ ఐదేళ్లలోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఆత్మకూరు మండలంలో 96 శాతం 0 నుంచి 5 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి స్పందన తెలిపారు. కాగా 13, 14 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించుకోని



పిల్లలకు ఏఎన్ఎంలు పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలోసీహెచ్ఓ,సూపర్‌వైజర్,ఏఎన్ఎంలు,ఆశాలుపాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ పౌరహక్కు, సామాజిక జన్మహక్కు

హనుమకొండ బిసి భవన్‌లో గొంతెత్తిన బిసి ఉద్యమకారులు

తెలంగాణ సాధన కోసం సబ్బండ వర్గాలు ఏ రకంగా కదిలాయో అదే తీరులో బిసి రాజ్యాధికారం కోసం మరో ఉద్యమం సామాజిక తెలంగాణ కోసం ఆవిర్భవించాలని సమావేశం ఏక కంఠంతో ప్రకటించింది.




వివరాలు మెయిన్‌లో...

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### చిన్నారులకు ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా ఉండడంకోసమే పల్స్‌పోలియో చుక్కలు డా.మేఘున



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పలుగ్రామాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని డా.మేఘున ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసంధర్భంగా మేఘున మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా ఉండడంకోసమే పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఇదిమనఅందరి భాధ్యత చిన్నారులకు భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా ఉండడమేకాకుండా పోలియో మహమ్మారి బారిన పడకుండా ప్రతిఒక్కరు పోలియో చుక్కలు వేయించాలని ఈపోలియో కార్యక్రమం నిర్వహించిన ప్రతిసారి మీఐదు సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని వేలేరు మండలంలో 17 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది ద్వారా దాదాపుగా 2000 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.మేఘున,హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెచ్ఎస్ కుమారస్వామి,హెచ్‌వి ప్రభావతి, ఫార్మసిస్టు విజయ, ఎన్‌సిడి స్టాఫ్ నర్స్ రవళి, వైద్యసిబ్బంది ఆశాకార్యకర్తలు,అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐపై గవాయ్‌పై దాడిని ఖండిస్తున్నాం

### నేతకాని మహర్ జాతీయ యువజన అధ్యక్షుడు గోమాసే సచిన్

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** దేశ అత్యున్నత న్యాయస్థా న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని తీ వ్రంగా ఖండిస్తున్నామని నే తకాని మహర్ జాతీయ యువజన అధ్యక్షుడు,రాష్ట్ర కాంగ్రేస్ యువజన నాయకుడు గోమాసే సచిన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.జస్టిస్ గవాయి పై జరిగిన దాడి ప్రజాస్వామ్యం,రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు. జస్టిస్ గవాయి తీర్పులు రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనమని,సామాజిక న్యానికి ప్రతిరూపమని తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని, చట్టాలను, ప్రజాస్వామ్యా న్ని కాపాడాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్‌పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరారు.

## దొంతి కాంతమ్మకు పలువురు నివాళులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మృతిచెందిన విషయం అందరికీ తెలిసిందే. ఆదివారం తెలంగాణ రైల్వే జెఎసి ఆధ్వర్యంలో మాధవరెడ్డి నివాసంలో ఆమె చిత్రపటానికి పూమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను తెలంగాణ రైల్వే జేఏసీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దేవులపల్లి రాఘువేందర్, ఛైర్మన్ కొండ్ర నర్సింగరావు, వైస్ ఛైర్మన్లు అనుమాల శ్రీనివాస్, రమేశ్, లక్ష్మీ నారాయణ, కోకన్వీనర్లు భాస్కర్, జిట్టా రాజలింగం పాల్గొన్నారు. అలాగే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అయోధ్యపురం గ్రామ భూ నిర్వాసితులు మేర్గు రాజయ్య, ఇలాసాగరం వీరయ్య, మామిళ్ల బిక్షపతి, ఇలాసాగరం ప్రదీప్‌కుమార్, కాగిత కుమార్, గాయం నరేందర్, బైరవ రాజేష్ తదితరులు నివాళులర్పించారు. వీరితోపాటు నెక్కొండ మండలం దీక్షకుంట్ల మహిళా సంఘాలు ఏకాంబ్రం ఆధ్వర్యంలో కాంతమ్మకు నివాళులర్పించారు.

## కన్నుల పండువగా ఎస్ఎస్‌సి బ్యాచ్ స్వర్ణోత్సవ సమావేశం




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సుమారు యాభై ఏళ్లతరవాత నాటి పాఠశాల విద్యార్థులు నేటి సీనియర్ సిటిజన్లు అందరూ ఒకే వేదిక ద్వారా కుటుంబ సభ్యులతో మమేకమై ఒకరినొకరు ఆత్మయ పలకరింపులు, చిన్ననాటి జ్ఞాపకాలు కొంటె చేష్టలు... సబ్జెక్టు సార్లతో అనుబంధం లాంటి వాటితోఆదివారం రోజంతా కొనసాగింది. 1975–76 ఎస్ఎస్‌సి బ్యాచ్ స్వర్ణోత్సవ సమావేశం. వరంగల్ హంటర్ రోడ్డు మురారి అపార్ట్మెంట్ వేడుకల మందిరంలో పూర్వ విద్యార్థి బేతి శంకరలింగం అధ్యక్షతన జరిగిన వేడుకలో నాటి విద్యార్థులు తమకు విద్యాబోధన పాఠశాల తోటి విద్యార్థులతో స్నేహం విద్యాబోధన చేసిన గురువుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావన చేశారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ కమిటి గౌరవ అధ్యక్షుడు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు తోట సంపత్ మాట్లాడుతూ మహబూబియా ఉన్నత పాఠశాల ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థుల సమావేశం నాల్గు సవంతరాల క్రితం నిర్వహించి వందకు పైగా పూర్వ విద్యార్థులను సమీకరించి అలుమిని నిర్వహించామని నాడు అందుబాటులో వున్న పదిమంది అద్యాపకులను ఆహ్వానించి సత్కారాలు అందచేశామని తెలిపారు. పాఠశాలలో 1975–76 ఎస్ఎస్‌సి పూర్తి చేసుకొని యాభై సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా స్వర్ణోత్సవ సమావేశం నిర్వహించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యవర్గ సభ్యుడు పొన్న హరినాథ్ మాట్లాడుతూ స్నేహం జీవితంలో చివరి అంకం వరకు కొనసాగుతుందని, అందులో బాల్య స్నహిత మూలాలు ముఖ్యమని తెలిపారు. అందుకే స్వర్ణోత్సవ కార్యక్రమం పేర నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్థిరపడిన మిత్రులను ఆహ్వానించడాని ఆరు నెలల కాలం పట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల పరిచయాలు వారి స్థితిగతులు నేటి జీవన విధానం పై చర్చించారు. ప్రతి సంవత్సరం పూర్వ మిత్రులు కలిసే విధంగా కార్యచరణ రూపొందించాలని సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో సీని ఫొటో జర్నలిస్టు దాసరి శ్రీను,మధర కిషోర్, గంగాధర్, హరిబాబు, విజయకుమార్, మహేశ్, మురళీధర్, హరగోపాల్, అశోక్. వెంకటమల్లు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక హక్కుల రక్షణకు పోరాడుదాం

### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాస్




**ప్రజాపక్షం / వరంగల్ :** భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్ట్ శక్తులు చేసిన దాడి అని సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగ, ప్రజాస్వామిక వ్యవస్థలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు, భావ ప్రకటన, భిన్న అభిప్రాయం తెలియజేసే హక్కు రాజ్యాంగాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తికి రక్షణ లేని స్థితి దేశంలో ఏర్పడిందన్నారు. పార్లమెంటును ఉపయోగించుకొని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక, బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాల అమలు కొరకు జరిగిన దాడుల పరంపరలోనే ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిగా చూడాలన్నారు. మోదీ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదని తన పరిపాలనలో ప్రజాస్వామ్య వ్యతిరేకమైనటువంటి తిరోగమన బ్రాహ్మణీయ పాలను ఏర్పాటు చేయుటకు అన్ని వ్యవస్థలలో తమ అనుకూల ఫాసిస్టు శక్తులను నియమించుకున్నదన్నారు. హక్కులను కాపాడుకొనేందుకు ప్రజాతంత్ర ఉద్యమకారులు మేధావులు వివిధ, వర్గాల ప్రజానీకం ఐక్య ఉద్యమాలు చేయడమే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, అధికార ప్రతినిధి గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు భోగి సారంగపాణి, ఐఎఫ్టియు నాయకులు బరిగల కుమార్, ప్రదీప్, గుగులోతు సమ్మయ్య, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్రి మహేష్, బండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** శాసనసభ్యులు దొంతి మా ధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందా రు. ఆదివారం సిపిఐ నాయకులు అక్కపెల్లి రమేష్, గుంపెల్లి మునీశ్వర్, ముగ్గురనేని బాలనర్సయ్య, ఇల్లందుల సాంబయ్య, ఎడ్ల నా గులు, లక్ష్మ య్య, రవి, దూపటి కుమారస్వామి, ముసుకు కుమార్, బొల్లం ప్రసాద్‌లు దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మ్మెల్యేకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## వరల్డ్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన దీప్తి

### అభినందనలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రజాపక్షం/పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన పారా అథ్లెట్ జీవాంజీ దీప్తి ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో జరుగుతున్న విర్ట్యూస్ వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 2025లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్వతగిరి మండల ముద్దు బిడ్డ పారా అథ్లెట్ జీవాంజీ దీప్తికి, దీప్తి కోచ్, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేసి మరెన్నో పథకాలు సాధించాలని కోరుకుంటూ దేశ నలుమూలల కాకతీయ గడ్డపై జీవాంజీ దీప్తి పేరు తారా స్థాయిలో నిలవాలని, జీవాంజీ దీప్తికి ఎర్రబెల్లి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ డివిజన్ అధ్యక్షుడి మృతి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు నమిండ్ల రవీందర్ గూండెపోటుతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో మృతిచెందారు. బీఆర్ఎస్ తరపున రవీందర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా వారి కుటుంబాన్ని ఆదుకోడానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ 55వ డివిజన్ అధ్యక్షుడు, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ అటికం రవీందర్‌గౌడ్, సంగాల విక్టర్ బాబు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ఏ అవసరానికైనా ముందుండి సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్, 55వ డివిజన్ అధ్యక్షుడు గుంజె సాయికుమార్, నాతి సమ్మయ్య, బూర రామకృష్ణ, గడ్డం భగత్, పల్లపు రవికుమార్, శివరాం, కొండేటి హరీష్, నమిండ్ల రవీందర్, పోగుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చేయూత

**ప్రజా పక్షం/రాయపర్తి:** మండలంలోని సన్నూరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన కొత్తోజు సోమయ్య చారి, వంగ యాకాంత, చెరిపెల్లి రాములు ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఆదివారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఒకో కుటుంబానికి 50కిలోల బియ్యంతోపాటు ఆయిల్ క్యాన్ అందించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉబ్బని సింహాద్రి, మాజీ సర్పంచ్ నలమాస సారయ్య, గ్రామ అధ్యక్షుడు పోతల కొమురమల్లు, మాజీ ఉపసర్పంచ్ పయ్యాలకొమురమల్లు,చిన్నపాకశ్రీను, వంగల ఐలయ్య, చిన్నపాక వెంకన్న, తండాల రాజు, రాపాక మురళి పాల్గొన్నారు.

# వాజేడు శివాలయానికి లక్ష విరాళం

**ప్రజాపక్షం/వాజేడు :**1976లో నిర్మించిన టువంటి వాజేడు పురాతన శివాలయానికి ఆదివారం 1 లక్ష రూపాయలు విరాళంగా రాసినారు. ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రం లోని పురాతన శివాల యానికి వాజేడు కి చెందిన సాగి శకుంతల దేవి జ్ఞాపకార్థం వారి కుమారులు సాగి సూర్యనారాయణ రాజు (ప్రసాద్ బాబు), సాగి వెంకట రామరాజు (సురేష్ బాబు) అన్నదమ్ములు ఇద్దరు శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయానికి లక్ష విరాళంగా రాసినందుకు కమిటీ సభ్యులు గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఉన్నారు.

# రైతులకు విద్యుత్ శాఖ అధికారులు సూచనలు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో వ్యవసాయ రైతులకు విద్యుత్ శాఖ వారి నుండి ముఖ్య సూచనలు వ్యవసాయం పొలాల వద్దా ఉన్నా ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైర్ చోరీ దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి. జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రైతులు జాగ్రత్తగా ఉండగలరు ఎవరి మీద అయినా అనుమానం ఉన్నా ఊరిలో పొలాల వద్దా అనుమానంగా కొత్త వ్యక్తులు కనిపించిన సంబంధిత విద్యుత్ పోలీసు శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగలరు. ముఖ్యంగా రోడ్ల పక్కన ఉండే ట్రాన్స్ఫార్మర్లను రాత్రి సమయంలో కనిపెడుతూ ఉండండి వీలైతేసిసి కెమెరాలు వ్యక్తి పహారతో రైతులు పొలం వద్దా వ్యవసాయ ట్రాన్స్ఫార్మలు కాపాడుకోవాలి అని మండల విద్యుత్ శాఖ అధికారులు మీడియా ప్రకటన ద్వారా తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి లింగయ్య భార్య భారతమ్మ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం సందర్శించి భారతమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ షాహబ్, ఖానాపూర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గిరగని నర్సయ్య, రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నారగాని ఎల్లగౌడ్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నారగాని సమ్మయ్య, గ్రామ పార్టీ కార్యదర్శి కోడి శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు గట్ల సుదర్శన్, ఒర్సు ఏకాంతం, తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులు వాడుదాం, దేశాభివృద్ధిలో భాగమవుదాం

జనసేన పార్టీ జిల్లా నాయకుడు ఆకుల శ్రీకాంత్



**ప్రజాపక్షం/టేకుమట్ల:**స్వదేశీ వస్తువులను వాడుదాం మన దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామ్యులం అవుదామని జనసేన పార్టీ జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వదేశీ వస్తువుల వాడకంపై మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులను కలిసి స్వదేశీ వస్తువులను వాడాలని వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, స్వదేశీ వస్తువులు వాడకం వల్ల మన దేశ యువతకు ఉపాధి దొరకడంతో పాటు భారతదేశం ఉత్పత్తి రంగంలో అభివృద్ధి చెందడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధి ప్రగతి పథంలో కొనసాగుతుందన్నారు. మన దేశంలో పనిచేయడానికి మానవ వనరులైన యువత ఎంతో మంది ఉన్నారని, ముడి సరుకులు, పరిశ్రమలు నెలకొల్పేందుకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని మన దేశ వస్తువులను తయారు చేసి మనమే వాడితే నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడంతో పాటు అన్ని రంగాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. రైతులకి తోడుగా ఉంటూ చిన్న తరహా పరిశ్రమలు రక్షించుకోవచ్చు అని అన్నారు. అలానే స్వదేశీ వస్తువులు వాడటం వలన అమెరికా వంటి దేశాలు విధించే సుంకాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు అని వివరించారు. స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయడం అసలైన దేశ సేవ అని అది మన దేశం పట్ల మన సమాజం పట్ల మనకున్న బాధ్యత అని, స్వదేశీ వస్తువులు వాడటం పట్ల మనమందరం చాలా గర్వంగా ఉండాలని తెలియజేశారు. ప్రతి దుకాణంలో స్వదేశీ బోర్డులు ఏర్పాటు చేసి విక్రయించాలని వ్యాపారులకు తెలియజేశారు. మన ఉత్పత్తి మన ఉపాధి మన అభివృద్ధి అనేది జనసేన పార్టీ నినాదమని ఇది ప్రజలందరూ పాటించి స్వదేశీ వస్తువులు ఉపయోగించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలానే రాబోయే స్థానిక ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని దీనికి జన సైనికులు అందరూ సిద్ధంగా ఉండాలని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామ్ అల్లూరి ని నియమించే అతడికి పార్టీ తరఫు న శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసు గౌడ్, కుర్రె మహేష్, నిమ్మల ప్రవీణ్, మల్లికార్జున చారి, బొల్లు మహిపాల్ రెడ్డి, ఎండి సలీం, సాదిక్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానానికి, అజ్ఞానానికి మధ్యగల ఆంతర్యం వివరించేదే సైన్స్

జిల్లా ప్లీనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా




**ప్రజాపక్షం/మహబూబాబాద్:**జ్ఞానానికి, అజ్ఞానానికి మధ్యగల అంతర్యం వివరించేదే సైన్స్ అని జెవివి తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రాజారాజా అన్నారు. జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా 5వ వార్షిక ప్లీనం జిల్లా అధ్యక్షులు సాహితి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో జ్ఞానం అనేక రకాలుగా విస్తరిస్తుందని, కులం, మతం, ప్రాంతం, భాషా భేదాలు ఇవేమీ శాస్త్ర ప్రచారానికి అడ్డుకావని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి పేరిట అజ్ఞానాన్ని , జ్ఞానంగా ప్రచారం జరుగుతోందని, సైన్స్ అంశాలను సూడో సైన్స్‌గా ప్రచారంలోకి తెస్తున్నారని, ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండడానికి, జనవిజ్ఞాన వేదిక అవగాహన కల్పించేందుకు విశేషంగా కృషిచేస్తుందని తెలిపారు. ప్రజలు మన నుంచి అనిపించడానికి ఏమీ లేదని, మనకున్న జ్ఞానంతో వారికి ఏదో మేలు జరుగుతుందని భావిస్తారని, మనం వారికి చేరువగా పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తించి ప్రణాళికలు ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మనం ఏ లాభాపేక్ష లేకుండా సమయాన్ని, డబ్బును ఖర్చు చేస్తూ పనిచేస్తున్నామని, ప్రచారంలో వెనుకబడి ఉన్నామని, జ్ఞానం ప్రచారంలో లేకపోతే అజ్ఞానమే జ్ఞానంగా ప్రచారంలో ఉంటుందని, దానినుంచి జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా చెప్పారు. శాస్త్రీయ విశ్లేషణను టెక్నాలజీ ద్వారా ప్రజలకు చేరువ చేసే కార్యాచరణను అమలుచేయాలని జిల్లా కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలువాల నాగేశ్వరరావు, చొప్పరి శ్రీనివాస్, ఇ సునిత రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ దయానంద్, సీనియర్ నాయకులు మంగపతిరావు, వెంకట్రామ నర్సయ్య, యాకాంతం గౌడ్, మల్లారెడ్డి, యాకూబ్, ఉప్పల శ్రీనివాస్, విజయ్ రాజ్, టి సునిత, యాదగిరి, మోహనకృష్ణ, ప్రసాద్, కృష్ణ ప్రసాద్, యాకన్నా, సంపత్, రాజేశ్వరరావు, సాద్వీమని, దుర్గా లక్ష్మి , రమేష్ రెడ్డి, రమాఫని పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా కొమరం భీం వర్ధంతి



**ప్రజాపక్షం/గూడూరు;** గూడూరు మండలం కేంద్రంలోని కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆదివాసీల అధ్వర్యంలో కొమరం భీం విగ్రహానికి ఆదివాసులు ఘనంగా పూలమాలలు అర్పించారు.ఈసందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ కొమరం బీం జల్ జంగిల్ జమీన్ నినాదంతో నైజాంకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల కోసం వీరోచితంగా పోరాడి 1940 ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున అశువులు బాసిన అమరవీరుడు కొమరం భీం అని అన్నారు.కొమరం భీం పోరాట చరిత్రను ప్రతి ఆదివాసి యువత యువకులు అభ్యసించాలని ఆయన పోరాట స్ఫూర్తితో జల్ జంగిల్ జమీన్ కై భారత రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను కాపాడలని అన్నారు. ఆదివాసులు పొగు చేసుకుంటున్నటువంటి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి లంబడిలు ఎస్టీ లు కాదు ఎస్టీ జాబితా నుండి తొలగించాలని అన్నారు.లంబడిల మూలాన విద్య ఉద్యోగ రాజకీయ తదతర ఆదివాసీ రిజర్వేషన్లు దోపిడి జరుగుతుందని షెడ్యూల్ ప్రాంతంలో 29 ప్రభుత్వ శాఖలలోని జీవోలను చట్టం చేయాలని భారత రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 800 ఆదివాసీ గ్రామాలు షెడ్యూల్ హూదాలేనందున ఆదివాసీలు ఉద్యోగాలు విద్య ఉపాధి రాజకీయ పదవులు భూములను కోల్పోతున్నారని వారు అన్నారు. ఆదివాసీలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందక అణగారిన జనజీవనం గడుపుతున్నారు అత్యాచారాలకు గురవుతున్నారు వెంటనే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని సుమారు 800 నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలని అన్నారు. షెడ్యూల్ ప్రాంత భూబదలాయింపు నిషేధ చట్టం 1/59 1/70 లను పకడ్బందీగా అమలు చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల నాయకులు బోల్లి సారయ్య ఉద్యోగ సంఘం నాయకులు ముయ్యబోయిన వెంకన్న లింగాల కిరణ్ రేగ రమేష్ సునీల్ మల్లేష్ శ్రీను సురేందర్ ప్రవీణ్ చావల శ్రీను ఈసం పాపారావు కార్తిక్ సందీప్ మధు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి

లంబాడా న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు దేవా నాయక్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42 % రిజర్వేషన్లు ప్రకటించి అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని హైకోర్టులో సరియైన సమాధానం అందించలేక పోవడంతో హైకోర్టుస్టే విధించడంతో ప్రభుత్వం దివాలాకోరుతనానికి నిదర్శనంగా అని దేవానాయక్ అభివర్ణించారు తన అసమర్థతకు ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీనామా చేయాలని దేవానాయక్ డిమాండ్ చేశారు. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని తండాలలో బిసిల ప్రజల అత్యధికంగా ఉన్న ప్రాంతాలలో రిజర్వేషన్లు ప్రకటించడంలో విఫలం అయ్యిందని దేవానాయక్ ప్రశ్నించారు తండాలు ఎస్‌సి ఎస్‌టి ప్రజలు అధికంగా ఉన్నచోట బిసిలకు రిజర్వేషన్లు రావడంలో కుట్ర దాగివున్నదని ములుగు జిల్లా కేంద్రంలో ఒసిలుబిసిలు అధికంగా వున్నచోట ఎస్‌టిలకు కేటాయించడంప్రజలుఅగ్రహావ్యక్తంచేస్తున్నారుఅని దేవానాయక్ తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వలంటీర్లు కృషి చేయాలి




**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్‌కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలోని దుబ్బతండాలో జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని రెండవ రోజు ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. 50మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం పచ్చదనాన్ని పెంచుదాం, ప్లాస్టిక్ భూతం ప్రాణాలు ఖతం, ప్లాస్టిక్ నిషేధం పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతోనే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను సమతుల్యం చేస్తుందని, ప్రతీ ఒక్కరూ రోజు వారి జీవితంలో యోగా సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రకృతి మనకు ఇచ్చిన వరమని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడంపై వాలంటీర్లు అవగాహన పెంపొందించుకొని ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజని, సమత డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ తండా హరీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యూన్సీ, నవ్య, అఖిల, త్రిష, మౌనిక, స్రవంతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలపై సవితి తల్లి ప్రేమ చూపుతోంది

బిఆర్ఎస్ పార్టీ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి

**ప్రజాపక్షం/మంగపేట:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల విషయంలో జిఒ నెం 9 ను శాస్త్రియ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా ఒంటెద్దు పోకడలతో వ్యవహరించడం వారి పార్టీ అనాలోచిత వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందనిబిఆర్ఎస్ పార్టీ మండల మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి మండిపడ్డారు ఆదివారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిజంగా బిసిల మీద కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డికి దమ్ముంటే బిసిని ముఖ్యమంత్రి చేయాలి. బిసి రిజర్వేషన్లు బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకమని కేవలం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు రైతు వ్యతిరేకత ప్రజా వ్యతిరేకత నుంచి తెలంగాణ ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ బిసిరిజర్వేషన్ల డ్రామా అని కాంగ్రెస్ బిజెపి పార్టీ లపై ధ్వజమెత్తారు. 42 శాతం బిసిరిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బిసిలను మోసం చేయాలని చూస్తే రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనిబిసి సోదరులు చిత్తుగా ఓడిస్తామని, కంకణం కట్టుకున్నారు.బిసిలతో ఆడుకుంటే బిసికులాలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ లో లేకుండా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

# ఎగవేతల కాంగ్రెస్.. కెసిఆర్ మళ్లీ రావాలి

## మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అన్ని ఎగవేతలు వేస్తుండటంతో.. కెసిఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో 297 మందికి 60 లక్షల చెక్కులు సిఎం సహాయనిధికి చెక్కులు పంపిణి చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గంలో ఇప్పటి వరకు 12వేల మందికి 40 కోట్ల సహాయం చేశారన్నారు. వివిధ కారణాలతో ఆసుపత్రిలో చేరి ఆర్థిక స్థోమత లేనివారికి ఉడుత భక్తిగా ఏంతోకొంత సహాయం ఈ చెక్కుల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యంపై ప్రాధాన్యత తగ్గిందన్నారు. ప్రభుత్వ ఆసుత్రులు అధ్వాన్నంగా తయారైనాయన్నారు. కెసిఆర్ కిట్టు,న్యూట్రిషన్ కిట్టు కాంగ్రెస్ ప్రభుత్వంలో బంద్ అయిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేని పరిస్థితిని చూస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు మార్కెట్‌యార్డులో మక్కలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. గత 8 నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే ఉద్యోగులకు జీతాలు లేక ఇబ్బందులుపడుతున్నారన్నారు.వాళ్లకు జీతాలు ఇవ్వనప్పుడు వాళ్ల ప్రజలకు ఏలా సేవా చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని బంద్ అవుతున్నాయన్నారు. ఉచిత బస్సు పెట్టి భార్యలకు ఉచితంగా ఇచ్చి భర్తలకు డబుల్ టికెట్ ఇస్తున్నారన్నారు. మంచి రోజులు మళ్లీ వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తట్టెడు మట్టి కూడ పోయలేదన్నారు. మళ్లీ కెసిఆర్ కావాలని, రాయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఖచ్చితంగా వచ్చేది కెసిఆర్ ప్రభుత్వం..బిఆర్ఎస్ సర్కారే అని హరీష్‌రావు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతల రాధకిషన్‌శర్మ, వైస్ చైర్మన్ జంగిటికనకరాజు, పాల సాయిరాం, అశోక్, ఆంజనేయులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారులు

## కురుమ సంఘం డివిజన్ అధ్యక్షుడిగా బుడగొండ భిక్షపతి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కురుమ కులసంక్షేమ సంఘం డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నిక చేశారు. నర్సంపేట కురుమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా బుడగొండ బిక్షపతి కురుమ, గౌరవ అధ్యక్షులుగా కోరే సుధాకర్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా కంకల రాజు కురుమ, ఉపాధ్యక్షులుగా పోతరాజు బాబు కురుమ, అమ్మ రాజేష్ కురుమ, కోరే రాము కురుమ, సహాయ కార్యదర్శిగా మొర్రి సంతోష్ కురుమ, కోశాధికారిగా కంచు రాజు కురుమ, ముఖ్య సలహాదారులుగా అమ్మ రాజు కురుమ, కొమ్మ కిరణ్ కురుమ, అమ్మ ఓదెల కురుమ, అమ్మ కిరణ్ కుమార్ కురుమ, కార్యవర్గ సభ్యులుగా నరీగే ప్రవీణ్ కురుమ, కోరే రాజేష్ పోతరాజు లింగన్న కురుమ, బుడిగొండ కుమారస్వామి కురుమ, కడారి బీరయ్య కురుమ, గణకులుగా అల్లి రవి కురుమలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారులు అమ్మ రాజు కురుమ, కాలే కుమారస్వామి కురుమ చేతులమీదుగా నియామక పత్రాలను అందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుదాం

## గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లబెల్లి:** జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ పార్టీ సత్తా చాటుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగాపురం, నందిగామ ఎంపిటిసి స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరుపున అన్ని స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు తీసుకెళుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరోపితమైందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామోదో బిసి సామాజిక వర్గాన్ని ఉద్ధరిస్తున్నట్లు షో చేసి చట్టం ముందుకు బోర్లా పడిందని అన్నారు. రిజర్వేషన్ల పేరుతో బిసిలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరుపున అత్యధిక స్థానాల్లో బిసిలకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి, జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య, బచ్చు వెంకటేశ్వర్ రావు, వల్లే పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శిలు ఈర్ల నాగరాజు, గుగులోతు తిరుపతి, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, కార్యదర్శి మర్రి నాగరాజు, కోశాధికారి మురికి మనోహర్, మండల నాయకులు ఓరుగంటి రాజు, ములుక రాజేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి, కొడగాని రాజేందర్, తిమ్మాపురం శివ, జంగిలి పద్మ, బూత్ అధ్యక్షులు బల్ల రాజు, చెట్టుపెల్లి విజేందర్, కంచె రవి, భూక్య రాజేంద్రప్రసాద్‌తో పాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేయాలి

## నియోజకవర్గ ఇన్‌చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలోని వంజరి సంఘం లో ఆదివారం రోజున బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మెదక్ నియోజకవర్గ ఇంచార్జి బిఆర్ఎస్ నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను అనేక కష్టనష్టాలకు గురి చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 9, 2023 నేరుగా బ్యాంకులకు వెళ్లి 2 లక్షల రూపాయలు రుణమాఫీ తీసుకోవాలని చెప్పారు. అది ఫయిల్ అయ్యారు. రైతుబంధు కేసీఆర్ 10000 రూపాయలు ఇస్తున్నారు, మేము 15000 ఇస్తామని తెలిపారు. అది ఫయిల్ అయ్యారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 6000 మాత్రమే రైతుబంధు వేశారు, తులం బంగారం అన్నారు అది లేదు, విద్యార్థినిలకు స్కూటీలన్నారు అది లేదు, నిరుద్యోగ భృతి అన్నారు అది లేదు, కౌలు రైతులకు బోనస్ అన్నారు. అది లేదు, గ్యాస్ సబ్సిడీ అన్నారు అది లేదు, ముఖ్యంగా రైతులకు యూరియా అయితే పెద్ద ఎత్తున దోకా చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీని ఆయన ఎద్దేవ్వ చేశారు. కరెంటు పూర్తిగా ఇవ్వడం లేదు, కేసీఆర్ ఇచ్చిన యూరియా గాని కరెంటు గాని కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఏది ఏమైనా తెలంగాణలో మళ్లీ కేసీఆర్ పాలనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించుకుంటామన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు చలిమేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, సంఘ స్వామి, పప్పుల బాపిరెడ్డి, నంద్యాల బాల్రెడ్డి, నందగోకుల బాల్రెడ్డి, గెరిగంటి నరసింహులు, చింతల స్వామి,గోపరి నరసింహులు, విజయ్, రవీందర్, మంగ్యా నాయక్, అరుణ్,పాగల ఎల్లం యాదవ్, డి.దుర్గయ్య, నరేందర్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంచి పీఠాధిపతి చేతుల మీదుగా మూలపాటి పట్టా ప్రదానం



**ప్రజాపక్షం/గజ్వేల్:** కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సర చేతుల మీదుగా కృష్ణ యజుర్వేద విద్యార్థి ఉప్పల శివరామకృష్ణకు మూలపాటి పట్టా అందించారు. వర్గల్ శ్రీ శారదాస్మార్థవేద విద్యాలయ పూర్వ ప్రధాన ఆచార్యులు, ములుగు మండలం వంటిమామిడికి చెందిన పేద గురువు ఉప్పల అనంతగిరి శర్మ, ఉప్పల శ్వేత దంపతుల కుమారుడు చిరంజీవి శివరామకృష్ణ యజుర్వేద వేద విద్యలో ప్రతిభ చాటుతుండగా, చాతుర్మాస్య దీక్షలో ఉన్న కంచి పీఠాధిపతి ప్రశంసిస్తూ శివరామకృష్ణను ఆశీర్వదించారు. ప్రాచీన వేదాలు అభ్యసించిన తమ కుమారుడు శివరామకృష్ణ మూలపాటి పట్టా అందుకోవడం సంతోషంగా ఉందని అనంతగిరి శర్మ, శ్వేత దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా వేదాలు ప్రాచీన సంపదకు మూలాలు కాగా, నాలుగు పవిత్ర గ్రంథాల సమిష్టి అని కంచి పీఠాధిపతి స్పష్టం చేశారు. మూలపాటి అనే పదం వేదాల, సనాతన గ్రంథాల ప్రామాణికతను సూచిస్తుందని కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పేర్కొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం




**ప్రజాపక్షం/శివ్వంపేట :** నిరుపేదలకు ప్రభుత్వం అందించే సిఎంఆర్ఎఫ్ చెక్కులు వరంగా మారుతున్నాయని జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన హుస్సేన్‌కు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ. 51వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, మాజీ ఉపసర్పంచ్ భిక్షపతిరావు, మాజీ ఎంపిటిసినర్సింగరావు, నాయకులు పాపయ్యచారీ, సలీం, అబ్బాస్ ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి మాటలు నీటిమీద రాతలే

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలకు చట్టసభల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలు నీటిమీద రాతలేనని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మాస్ లైన్ డివిజన్ తొర్రూరు కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఓట్ల కోసం, అధికారం కోసం ప్రజలను మోసం చేసే పార్టీలు అనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చెప్పిన విధంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు హక్కులు ఉండాలని దానికి మేము అనుకూలం అంటూ అధికారంలోకి వచ్చిన పార్టీ గవర్నర్ ఆమోదం లేకుండా రాజ్యాంగ సవరణ చేయకుండా 42శాతం రిజర్వేషన్ చట్టబద్ధత లేదని విషయం కాంగ్రెస్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా అందరూ అనుకూలమేనని 17సంవత్సరాలుగా భారత పార్లమెంట్ హౌస్‌లో మూలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ డివిజన్ నాయకులు ఊడుగుల రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జక్కుల యాకయ్య, సేద్యం యాకయ్య, చింత నవీన్, కొమ్మనబోయిన వెంకన్న, జి.వెంకటయ్య, ఐలయ్య, కేశవులు, సంతోశ్, షరీఫ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు సముచిత స్థానం కల్పించాలి

### బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టిపిపిసి త్వరలో చేపట్టబోయే డిసిసి అధ్యక్షుల నియామకాల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం సముచిత స్థానం కల్పించాలని బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన బిసి డిక్లరేషన్ ను అమలు చేసే దశలో భాగంగా సంస్థాగతంగా నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ పదవులను కూడా బిసిలకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో నియమించబోయే డిసిసి అధ్యక్ష పదవులలో బిసిల జనాభా దామాషా ప్రకారం 17 జిల్లాల డిసిసి అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా, వరంగల్ ఉమ్మడి 6



జిల్లాల్లో 3 డిసిసి అధ్యక్ష పదవులను బిసిలకు కేటాయించి, బిసీలకు సముచిత స్థానం కల్పించి, కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ టిపిపిసిని కోరారు

## ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలో రివర్స్ ఆఫ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోల్ సర్వీస్ ఆఫ్ అన్ కండిషనల్ లవ్ ప్రాజెక్టులో భాగంగా ఆకలితో అలమటిస్తున్న అభాగ్యుల ఆకలి తీర్చే కేంద్రాన్ని ఆదివారం ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ అనే,ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకలితో బాధపడుతున్న వారికి ఉచితంగా భోజనం అందించడం మా మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. త్వరలోనే ఇలాంటి శాఖలను ఆయా ప్రాంతాలలో ప్రారంభించే ఉద్దేశంతో ఉన్నామని తెలిపారు.ఆకలితో అలమటించే వారిని ఎక్కడైనా ఉంటే ఈ గృహా ములో వసతి కల్పిస్తామని అన్నారు.ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.తిమోతి,డాక్టర్ అమృత్ కూమార్,సమతారిబ్కా,రాజు,సువర్ణ,పాల్గొన్నారు.

## భీం ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం / కేరిమేరి :** ఆదివాసీ పోరాట యోధుడు అమరజీవి కుమురం భీం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేరిమేరి ఎస్ఐ మధుకర్ అ న్నారు. కొమురం భీం 85వ వర్ధంతి వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని సాకడ చౌ రస్తా వద్ద ఆదివాసీలు గ్రామం నుండి డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి కుమురం భీం విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీలతో కలిసి ఎస్ఐ భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీలు చదువుపై దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవ సమితి మండల అధ్యక్షుడు పెందోర్ మోతిరాం, విద్యార్థి సంఘం అధ్యక్షుడు సేడ్మకి తుకారాం, గ్రామ పటేల్ దంబీరావు, ఆదివాసీ నాయకులు పెందోర్ ఆనందరావు, మాడవి రఘునాథ్, రాయ్ సిడం జంగు, పెందోర్ జలపతిరావు, పెందోర్ శ్రీనివాస్, కుమురం అంబరావు, కుమురం లాల్ షావ్, ఆదివాసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేదు

### ప్రభుత్వ పథకాలు.. మహిళా సాధికారిత జిల్లాసదస్సు ను జయప్రదం చేయాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి రత్నమాల

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రభుత్వ పథకాలు.. మహిళా సాధికారిత జిల్లాసదస్సును జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి రత్నమాల అన్నారు. సోమవారం నర్సంపేట కాకతీయ కాలనీలో బిట్రా స్వప్న అధ్యక్షతన జరిగిన నర్సంపేట టౌన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కార్యదర్శి నల్లంటి రత్నమాల మాట్లాడుతూ. మహిళా సాధికారత తమ లక్ష్యం అంటూ చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మహిళా సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేదన్నారు. మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో, తమ వంతు పాత్రను నిర్వహించే క్రమంలో అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారన్నారు. నేటికీ మహిళలు అణచివేతకు, అసమానతకు గురికావడం మనువాదం అమలు కావడమేనన్నారు. సామాజిక రంగంలో వివక్షత తీవ్రతరమవుతున్న ఏ నేపథ్యంలో సుప్రీం కోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి, పై సనాతన సాంప్రదాయం పేరిట ఆర్ఎ




స్ఎస్ కార్యకర్త బూటు విసరడం తీవ్రమైన నేరంగా పరిగణించి, వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగమైన మహాలక్ష్మి 2500 స్కీమును వెంటనే అమలు చేయాలన్నారు. లేని పక్షానఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పోరాడుతుందన్నారు. సోమవారం జరిగే జిల్లా వర్క్ షాప్లో రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరవుతారన్నారు. ముందుగా జరిగే మహిళా సాధికారత ప్రభుత్వ విధానాలు, జిల్లా సెమినార్కు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ మహాసభల సందర్భంగా జరిగే జిల్లా వర్క్ షాపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఫరీదా, విజయ, నాగలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# కొమురంభీం వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆదివాసీల ఆశాజ్యోతి కొమురంభీం 85వ వర్ధంతి వేడుకలను నర్సంపేట పట్టణంలో నర్సంపేట ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాకాల్ రోడ్డులోని కొమురంబీం విగ్రహానికి ఆదివాసీ సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నర్సంపేట పట్టణ ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు సువర్ణపాక పాపారావు మాట్లాడుతూ కొమురం భీం పోరాటం మరువలేనిది, ఆదివాసుల కోసం అతను చేసిన త్యాగం మహోన్నతమైనదని కొనియాడారు. మరి ఆ అమరవీరుడి ఆశయ సాధనలో అందరూ నడవాలని, ఆశయాలను సాధించడం కోసం నడుం బిగించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం నడుస్తున్నటువంటి ఉద్యమం చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆదివాసీలు ఉద్యమిస్తున్నటువంటి తరుణంలో నర్సంపేట పట్టణంలో ఉన్న ఆదివాసీలందరూ ఆ ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సువర్ణపాక జగ్గారావు, గొంది సమ్మయ్య, ఇరుప చంద్రయ్య, తన్సరి కృష్ణమూర్తి, ధనుసర్ అంజయ్య, కొనకవి విజయ్, కల్తి మహేందర్, మొలకమ్ వీరస్వామి, ఏనుగు నారాయణ, కల్తీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చేందుకు శ్రీకారం చుట్టిన ప్రదీప్‌రెడ్డి

**ప్రజాపక్షం/ కమలాపూర్:** భారీ గుంతలతో అనేక ప్రమాదాలకు కారణమవుతున్న ప్రధాన రహదారిలో ఉన్న భారీ గుంతలను పూడ్చేందుకు శ్రీకారం చుట్టారు ఆ నాయకుడు పెంగిలి ప్రదీప్ రెడ్డి. హన్మకొండ జిల్లాకు పరకాల, శనిగరం, గూనిపర్తి గ్రామాల మీదుగా వెళ్ళే ప్రధాన రహదారి వెంట ఉన్న భారీ గుంతలు ఏర్పడడంతో అనేక మంది ప్రయాణికులు ప్రమాదాలు



జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మరి కొంత మంది ప్రమాదాలకు గురై అవయవాలు దెబ్బతిని ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని పోషించలేని పరిస్థితులతో ఉన్నారు. వీరి కుటుంబాలను వారి పరిస్థితులను చూసి చెలించిపోయిన పింగిలి ప్రదీప్ రెడ్డి ముందడుగు వేసి ట్రాక్టర్లలో ఇసుక, కంకర, సిమెంట్ తీసుకెళ్ళి గుంతలను కూలీలచే పూరించారు. దీంతో రహదారి వెంట వెళ్ళే ప్రయాణికులు ఇంతటి అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం సీనియర్ నాయకులు ప్రదీప్ రెడ్డిని కమలాపూర్ మండల ప్రజలతో పాటు పరకాల, పలు గ్రామాల ప్రజలతో శభాష్ అనిపించుకున్నారు. ఆయన చేసినటువంటి సేవ మరువలేనిదిగా... మరికొంత మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ



**ప్రజాపక్షం/జనగామ :**జనగామ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మహ్మద్ వసీం తల్లి ఇటీవల అనారోగ్యంలో మృతి చెందగా ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. వసీం కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబానికి సంఘీభావం ప్రకటించి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## మామడ మండలంలో కొరిటికల్ భీమన్నదేవుడి శోభయాత్ర ఘనం



**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలంలోని కోరిటికల్ గ్రామంలో భీమన్న గజాలను శోభాయాత్రతో గ్రామస్తులు కన్నుల పండుగగా నిర్వహించారు.ప్రతి సంవత్సరంలాగానే ఈ ఏడాది కూడా ఆదివారం రోజున సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆదివాసీ నాయక పోడులు భీమన్న దేవుడిని గంగస్నానం నిమిత్తం ఊరేగింపుగా తీసుకెళ్లారు.సోమవారం రోజున జరిగే జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు వీడీసీ (గ్రామ అభివృద్ధి కమిటీ) సభ్యులు తెలిపారు.సోమవారం రోజున జరిగే జాతరకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,జాతరను విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు,వీడీసీ సభ్యులు కోరారు.

## శృంగేరి జగద్గురువుల ఆగమనంపై బాసర దేవస్థానంలో ఏర్పాట్ల సమీక్ష



**ప్రజాపక్షం/బాసర :** శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో రాబోయే 17,18,19 తేదీలలో తెలంగాణ రాష్ట్ర విజయ యాత్రలో భాగంగా దక్షిణామ్నాయ శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి మహాస్వామి వారి ఆగమనాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ధార్మిక సలహాదారు బ్రహ్మశ్రీ గోవింద హరి ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఆలయానిన సందర్శించి,దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ శరత్ పాఠక్,కార్యనిర్వహణాధికారి, ఏఈఓ,వైదిక కమిటీతో సమావేశం అయ్యారు. పలు సూచనలు,సలహాలు ఇస్తూ అన్ని ఏర్పాట్లు ఘనంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.ఆలయ వైదిక కమిటీ,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/తంగళ్ళపల్లి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసి, రాజన్న మొక్కులను భీమన్న ఆలయంలో చెల్లించుకోవాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. మరమ్మత్తు పనులు చేయిస్తూ దర్శనాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల ఆంజనేయులు అన్నారు. ఆలయ అభివృద్ధికి తామెప్పుడు వ్యతిరేకం కాదని కానీ అభివృద్ధి పేరుతో రాజన్న దర్శనాన్ని నిలిపివేయడం సరైనది కాదని అన్నారు. అన్య మతాలకు సంబంధించిన కట్టడాలను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయం మార్చుకోకపోతే విడతలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం



ప్రధాన కార్యదర్శి కొస్నీ వినయ్ యాదవ్ కాశీ చరణ్, రాళ్ళపేట మహేష్, కట్ట తిరుపతి, బోయ రాజు, మేకల సురేష్, బోలవేణి అనిల్, రేగుల రాజు, బొజ్జ తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఆర్మూర్:** పట్టణంలోని ఆదివారం ప్రభుత్వ బాలికల పాఠశాల 200506 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటూ విద్యార్థులు తమ చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** మండలంలోని చెంగల్‌కు చెందిన తాజా మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి వారి కుమారుడు వంశీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/ఆర్మూర్:** పద్మశాలిల అలయ్ బలయ్ ఐకమత్యంతోనే పద్మశాలీల అభివృద్ధి సాధ్యమని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెర్డ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్‌లో ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ఈఆర్ ఫౌండేషన్ ఫైండేషన్ చైర్మన్ రాజశేఖర్ హాజరై మాట్లాడారు. రాజకీయంగా పద్మశాలిలు అణచివేతకు గురవుతున్నామన్నారు. అవకాశం వస్తున్నందున రాజకీయ రంగంలో పద్మశాలిలు ముందడుగు వేయాలని, గెలిచే సత్తా ఉన్న పద్మశాలిలకు ఎన్నికల్లో అండగా నిల్చోవాలని పద్మశాలిలకు విజ్ఞప్తి చేశారు. ఈఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు తమ వంతు సహకారమందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మోహన్‌దాస్, రమాకాంత్, భాస్కర్, సంతోష్, చక్రధర్, కృష్ణహరి, అనంత్‌రావు, రాజేశ్వర్,పాల్గొన్నారు.

## అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**ప్రజాపక్షం/నిజామాబాద్:** భారత కార్మిక సంఘాలక సమాఖ్య (ఐఎఫ్‌టియు) నగర 7వ మహాసభలో నూతన నగర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కార్యదర్శి శివకుమార్ ఆదివారం ప్రకటించారు. అధ్యక్షునిగా మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా ఎం.శివకుమార్, ఉపాధ్యక్షులుగా మోహన్, రాయిస్, సహాయ కార్యదర్శులుగా నర్సింగ్‌రావు, కోశాధికారిగా రాజు, 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహాసభలో పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్‌కోడ్లను రద్దు చేయాలని, ఆటో రంగం వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆర్థిక సాయమందించాలని డిమాండ్ చేశారు. హమాలీ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 60 ఏళ్ళు దాటిన కార్మికులకు నెలకు 3 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## ఈటల పేరు వింటే కౌశిక్ రెడ్డి వెన్నులో వణుకు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** ఈటల పేరు వింటేనే కౌశిక్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు. ఆదివారం జమ్మికుంటలోని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి నాయకులు మాడ గౌతమ్‌రెడ్డి, శీలం శ్రీనివాస్, బండి కళాధర్‌లతో కలిసి మాట్లాడారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పదే పదే ఈటల రాజేందర్‌పై అవాకులు చెవాకులు మాట్లాడడాన్ని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బిసిలను మోసం చేయడాన్ని ఈటల రాజేందర్ పత్రికాముఖంగా ఎండగట్టారన్నారు. రాజ్యాంగ బద్ధంగా నిలువని రిజర్వేషన్లు ఇచ్చి బిసి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నారని, దీనిపై బిసిలందరూ జాగ్రత్తగా ఉండాలని, తొందరపడి ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులెవరూ డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించడం జరిగిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఈటల పిలుపుపై హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. కోర్టు తీర్పు అనంతరం హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజాధరణ ఉన్న బిజెపి వ్యక్తులకు



టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని రాజేందర్ చెప్పారని, కానీ ఎలాంటి సంబంధం లేని కౌశిక్ రెడ్డి అసంధర్భ వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మల్కాజిగిరి ప్రజలను మోసం చేస్తున్నాడని, ఆయన రాజకీయ జీవితం ముగిసిందంటూ కౌశిక్‌రెడ్డి మాట్లాడడంపై మండిపడ్డారు.జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, నాయకులు మాసాడి ముత్యం రావు, పల్లె వెంకట్ రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, జీడి మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, నల్ల సుమన్, కంకణాల రమారెడ్డి, గాదె మహేష్, కొమ్ము అశోక్, కొత్త శ్రీనివాస్, ఎనగంటి శ్రీనవాస్, కోరె రవీందర్, మురహరి శంకర్,అబిడి సురేందర్ రెడ్డి, రాకేష్, జోదు సంపత్, సంజీవ్, మురికి మహేష్, బొజ్జ శరత్, మొగిలి, టివిఎస్ శ్రీను, దాగు అశోక్ రెడ్డి, బల్బుకురి రాజేష్‌లున్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన అంబాల అక్షితకు సన్మానం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తర్వాత జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభు లతల కూతురు అంబాల అక్షిత మెడికల్ కౌన్సిలింగ్‌లో వరంగల్ ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందింది. ఈ మేరకు ఆదివారం ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు ఇంజం వెంకటస్వామి, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్యలు అక్షితను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, సదయ్యలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాటం ద్వారా



సుప్రీం కోర్టు తీర్పు మేరకు తెలంగాణ ప్రభుత్వంలోని సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన తర్వాత మాదిగ జాతి, మాదిగ ఉపకులాలకు ఫలాలు అందుతున్నాయంటే ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

**ప్రజాపక్షం/గంగాధర:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్థానిక బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని బిసి కాలనీలో ఇంటింటికి



తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులు అందజేసి వాటిలోని అంశాలను అక్కడి ప్రజలకు వివరించారు. అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. 22 నెలల కాలంలో రైతు భరోసాతో రైతులకు, నిరుద్యోగులకు బాకీ పడిన మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులను బాకీ చెల్లించి ఓటు అడుగు అని నిలదీయాలన్నారు. 22 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందన్నారు. వాటితో ఏం నిర్మాణాలు చేశారు? ఏ ఆస్తులు సృష్టించారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ బాకీ పడిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే కాంగ్రెస్ నాయకుల నుంచి వాటిని వసూలు చేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో సకాలంలో ఎరువులు అందించి పండిన పంటను కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేశామన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి సన్నబియ్యానికి ఇస్తామని ఇప్పటికీ రూ.వెయ్యి కోట్ల బోనస్ డబ్బులు ఎగ్గొట్టారని ఆరోపించారు. కెసిఆర్ ఆనాడే చెప్పారని, కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే మళ్లీ ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్‌లో ఉంటాయని, కష్టాలు తప్పవన్నారని గుర్తు చేశారు.అప్పులు చేశారని బద్నాం చేస్తున్న కాంగ్రెస్ పాలకులు ఒకసారి రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఎల్ఐసి యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** ఎల్ఐసిలో అతిపెద్ద యూనియన్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ వారి 29వ మహాసభలు ఆదివారం ముగిసాయి. 202526 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ.రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులురాలు డి.సూర్యకళ, ప్రధాన కార్యదర్శి వి. వామన్ రావు, సంయుక్త కార్యదర్శులు ఆర్.రాజేశం, పి.బసవేశ్వర్, సి.అనుపమ, కోశాధికారిగా ఎం.శ్రీలతలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి జోనల్ నాయకులు రవీంద్రనాథ్ తిరుపతయ్య, శ్రీనివాసన్‌లు అభినందనలు తెలియజేశారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్ తిరిగి అప్పగింత

**ప్రజాపక్షం/జమ్మికుంట:** పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్‌లను జమ్మికుంట ఎస్సై నాగరాజు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి అప్పగించారు. ముక్క వేణు, తూర్పాటి వెంకటేష్, దుర్గం తిరుమల అనే ముగ్గురు వ్యక్తులు తమ మొబైల్‌ఫోన్లను వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసు యంత్రాంగం మొబైల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేశారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలు సమర్పించాలని సూచించారు.

## సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఎగుర్ల ప్రశాంత్ నియామకం

**ప్రజాపక్షం/తంగళ్ళపల్లి :** రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ ఆదేశాలమేరకు జాతీయ బీసీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు దుండు వినోద్ చేతుల మీదుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ గా ఎగుర్ల ప్రశాంత్‌కి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూ దీనికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ మరియు తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినదుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ధన్యవాదాలు తెలిపారు. సిరిసిల్ల అసెంబ్లీ ఇంచార్జ్ గా అన్ని రకాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి బీసీలకు రావాల్సిన వాటాల్ని తీసుకునే వరకు పోరాటం చేయబడుతుందని తెలిపారు. ఈ నియామకం సిరిసిల్ల నియోజకవర్గ సభ్యుల యొక్క సంయుక్త నియామకంగా భావిస్తున్నానని తెలిపారు.

## వలస నీలయ్యకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వలస నీలయ్య ను హైదరాబాద్ ఎల్బీనగర్ వనస్థలిపురం డిర్ పార్కులో దసరా మేలా కార్యక్రమంలో ఘన సత్కారం దక్కింది. దసరా మేళ దసరా తర్వాత ప్రతి సంవత్సరం ఎల్బీనగర్ హైదరాబాద్ సర్కిల్ వారు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని 23 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్న వలస నీలయ్య ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.అనంతరం వలస నీలయ్య ఎల్బీనగర్ పద్మశాలి సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పద్మశాలీల ఔన్నత్యాన్ని చాటి చెప్పడానికి ఇది ఒక ఘనమైనటువంటి కార్యక్రమంగా భావిస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్క జిల్లాలో కూడా ఇలాంటి దసరా నిర్వహించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్య క్రమములో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రం ,జగన్నాథం , పాండురంగం,మెరుగు లింగయ్య, మిట్టపల్లి సీను, దాసరి ఉష తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్యాలలో విద్యుత్ కోత

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల టౌన్11కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో సోమవారం విద్యుత్ వైర్లకు తగిలే చెట్ల కొమ్మలు తొలగించ నున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయ నున్నట్లు మల్యాల ట్రాన్స్కో, ఏ ఈ దయానంద్ ఒక ప్రకటన లో తెలిపారు. దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల గృహ, వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ వివరించారు.ఈ విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని ఏ ఈ కోరారు.